# అనుభవం...



## సమాజంలో ఒక వైవిధ్యం తీసుకరావడంపట్ల మక్కువ



డా రూబీ మొహరానా 2016 జూన్‌లో ఎల్వీపిఇఐనుంచి పీడియాట్రిక్ ఆప్తల్మాలజీ, స్క్వింట్ మరియు న్యూరో-ఆప్తల్మాలజీలలో దీర్ఘకాల ఫెల్లోషిప్ పూర్తిచేసారు. ఆమె ప్రస్తుతం కటక్‌లోని అపెక్స్ ఐ కేర్‌లో కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఒక స్వతంత్ర వైద్యురాలిగా ప్రాక్టీస్ చేయడానికి అవసరమైన విశ్వాసాన్ని తాను ఇక్కడ పొందిన శిక్షణ తనలో నింపిందని ఆమె నమ్మకం. "అన్ని కోణాలలో – వైద్య మరియు విద్యాపరంగా – నా ఫెల్లోషిప్ అనుభవం చాలా బాగుంది, కొత్త విషయాలు నేర్చుకోవడానికి నాకు ఎన్నో అవకాశాలు కల్పించింది. అంతకన్నా ముఖ్యంగా, సమాజంలో నిర్లక్ష్యం చేయబడిన సముదాయాలకు సేవచేయడంపట్ల అది నన్ను ఎంతో సున్నితం చేసింది. ప్రస్తుతం నేను ఒక లాభాపేక్షలేని సంస్థతో కలిసి పనిచేస్తున్నాను. అనాధాశ్రమాలలో మరియు బహుళ వైకల్యాలున్న పిల్లల పాఠశాలలలో కంటిపరీక్షా కార్యక్రమాలను నిర్వహించడంలో వారికి నేను సహాయం చేస్తున్నాను. అవసరం ఉన్నవారికి మేము కళ్ళద్దాలు మరియు మందులు అందజేస్తున్నాము. ఇది కొనసాగించాలని, సమాజానికి అన్నివిధాలుగా నా వంతు సహాయం చేయాలని నేను నిశ్చయించుకున్నాను" అన్నారు రూబీ.

## జీవనోపాధి సంపాదించడానికి తొలగిపోయిన అడ్డంకి



40ఏళ్ల కోట గౌరమ్మ ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం జిల్లాలోని అరకు గ్రామంలో కూరలు అమ్ముకుంటుంది. ఆమె ఈ మధ్యనే భర్తను కోల్పోయింది. తనకు, తన కొడుకుకోసం ఆమె ఒక్కతే సంపాదిస్తున్నది. మసకబారిన చూపువలన డబ్బు సరిగ్గా లెక్కపెట్టలేకపోవడంతో ఆమెను కొనుగోలుదారులు మోసంచేసే పరిస్థితి ఏర్పడింది. సాయంత్రం మరియు రాత్రివేళ ఆమె పరిస్థితి మరింత దిగజారింది. ఆమె దృష్టి మరింత క్షీణించడంతో ఆమె పని పూర్తిగా మానివేయవలసి వచ్చింది. ఆమె అవస్థ గమనించిన తోటి గ్రామస్తులు అరకులో ఉన్న ఎల్వీపిఇఐ విజన్ సెంటర్‌కు వెళ్ళమని సలహా ఇచ్చారు. అక్కడ ఆమెకు శుక్లం ఉన్నట్లు నిర్ధారణ చేసి, విశాఖపట్టణంలోని తృతీయశ్రేణి కేంద్రానికి పంపి, విజయవంతంగా ఉచిత శస్త్రచికిత్స చేసారు. నెలరోజులలో ఆమె దృష్టి మెరుగుపడింది. "మమ్మల్ని ఎవరు పోషిస్తారని నేను చాలా దిగులుపడ్డాను. కానీ, ఇప్పుడు నేను నా పని తిరిగి మొదలుపెట్టి, నా కుటుంబాన్ని తిరిగి పోషించుకోగలను. నాకు చూపు బహూకరించిన ఎల్వీపిఇఐ బృందానికి నేను ఎంతో ఋణపడి ఉన్నాను" అంటారు గౌరమ్మ.

ప్రియమైన **జావేద్ అలీ,**

మీ అద్భుతమైన పుస్తకాల ఉదార బహుమతికి మీకు నా ధన్యవాదాలు తెలుపుకోవాలనుకుంటున్నాను. నా బల్లపై వాటిని చూడటం ఒక ఆనందభరితమైన అనుభవం! అవి రెండూ అద్భుతమైన, ప్రామాణిక గ్రంథాలు. వాటిని నేను తప్పకుండా చదివి, సంప్రదించడమేకాక, నా ట్రెయినీలతో వాటిని పంచుకుంటాను కూడా. కంటినీటి వ్యవస్థ రంగంలో మీ అలుపులేని కృషితో, ఆ రంగంలో మా జ్ఞానాన్ని మీరు మెరుగుపరడడంపట్ల నేను ఎంతో ఆనందిస్తున్నాను!

**మార్క్ లుకరెల్లి ఎండి**
డోర్జ్‌బాక్ ప్రొఫెసర్